మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 28 | అక్టోబర్ | 2026 | పేజీలు : 10



2వ పేజీలో

ఆర్నబ్' తుఫాను తీవ్రత దృష్ట్యా
జాతీయ రహదారి పై రాత్రి 9:00 గంటల తర్వాత


వాహనాల రాకపోకలపై ఆంక్షలు

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

అనకాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : 'ఆర్నబ్' తుఫాను ఈరోజు రాత్రి మరింత ఉధృతరూపం దాల్చే అవకాశం ఉన్నందున, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణార్థం

అర్నాబ్ తుపానుపై నిరంతర పర్యవేక్షణ చేయాలి

- క్షేత్రస్థాయి పరిస్థితులపై ప్రతి గంటకూ నివేదిక ఇవ్వాలి
- ప్రజలను అప్రమత్తం చేయాలి.. శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



2వ పేజీలో

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అర్నాబ్ తుపాను పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గంటకూ పరిస్థితులపై నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను మంగళవారం రాత్రి జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ

అర్నబ్ తుఫాను నేపథ్యంలో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



2వ పేజీలో

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అర్నబ్ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ముఖ్యంగా కొండవాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని, అవసరమైన చోట ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. భారీ వర్షాల కారణంగా చెట్లు కూలడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం, రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం వంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సహాయక చర్యలను వేగవంతం చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ప్రజలు



రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అక్టోబరు మాసం రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకుని కింగ్ జార్జి ఆసుపత్రి, విశాఖపట్నం మెడికల్ ఆంకాలజీ విభాగం విభాగాధిపతి డా.కె.శిల్ప రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని కేజీహెచ్ మెడికల్ ఆంకాలజీ విభాగం నందు మంగళవారం నిర్వహించారు. కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఐ.వాణి ముఖ్య అతిథిగా పాల్గొని పేషెంట్లను ఉద్దేశించి ప్రసంగించారు. రొమ్ము క్యాన్సర్ ను ఆరంభ దశలో గుర్తించేందుకు మెమోగ్రామ్ పరీక్ష కేజీహెచ్ నందు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉందని, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు – కీమోథెరపీ, రేడియోథెరపీ మరియు సర్జరీలు కేజీహెచ్ లో పూర్తి ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆమె సూచించారు. అంతేకాకుండా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను గుర్తించడానికి పాప్ స్మియర్ పరీక్షను కూడా కేజీహెచ్ నందు ఉచితంగా చేస్తున్నామని మరియు నివారణ కోసం హెచ్.పి.వి. వ్యాక్సిన్ కూడా ప్రభుత్వం వారు పూర్తిగా ఉచితంగా ఇస్తుందని, 14 సం॥ నుండి 15 సం॥ల వయస్సు మధ్య ఉన్న ఆడపిల్లలందరూ తప్పక ఈ వ్యాక్సిన్ ను వేయించుకోవాలని కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.ఐ.వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డా.వై.ఎమ్.శ్రీనివాస్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డా.వై.ఎమ్. గురురాఘవేంద్రనాయక్, మెడికల్ ఆంకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవీంద్ర, ఆర్.ఎమ్.ఓ. డా.బి.బంగారయ్య మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్నాబ్ తుపానుపై నిరంతర పర్యవేక్షణ చేయాలి

ఒకటి తరువాయి

చేశారు. అన్ని శాఖల సీనియర్ అధికారులు కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. అక్కడ చోటుచేసుకునే సంఘటనలు, చేపడుతున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు నివేదించడంతో పాటు, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. తుపాను ప్రభావంతో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, జీవీఎంసీ, విద్యుత్ శాఖల పరిధిలో జరిగే ప్రతి సంఘటనను జాగ్రత్తగా పరిశీలించాలని, తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఒకటి తరువాయి

GVMC టోల్ ఫ్రీ నంబర్ 1800 4250 0009 కు ఫోన్ చేయవచ్చని, అలాగే వాట్సాప్ నంబర్ 90142 18870 ద్వారా కూడా తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే భద్రతా చర్యలను పాటించాలని పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

వాహనాల రాకపోకలపై ఆంక్షలు

ఒకటి తరువాయి

జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

ప్రధాన వివరాలు ఉ అదేశాలు:

రవాణా ఆంక్షలు: నేటి రాత్రి 9:00 గంటల తర్వాత ఎన్.హెచ్-16 మార్గంలో తుని వైపు నుంచి అనకాపల్లి మీదుగా వెళ్లే వాహనాలు, అలాగే విశాఖపట్నం మరియు సబ్బవరం మీదుగా తుని వైపు వెళ్లే అన్ని రకాల వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుంది. పోలీస్ యంత్రాంగానికి ఆదేశాలు: సంబంధిత హైవే పరిధిలోని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు హైవే పెట్రోలింగ్/మొబైల్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, వాహనాలను ఎక్కడికక్కడ సురక్షిత ప్రాంతాల్లో నిలిపివేసేలా పర్యవేక్షించాలి. ప్రజలకు విజ్ఞప్తి: తుఫాను తీరం దాటే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని జిల్లా ఎస్పీ కోరారు. అత్యవసర సహాయం కొరకు సంప్రదించవలసిన నంబర్లు: ఏదైనా ఆపద లేదా సహాయం అవసరమైతే వెంటనే స్థానిక పోలీసులను గానీ, లేదా క్రింది నంబర్లను గానీ సంప్రదించగలరు: అత్యవసర విభాగం: డయల్ 112 / 100 జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 94409 04229

నవంబర్ 15 నుంచి ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ఎంపిక చేసిన మోడళ్ల ధరల పెంపు

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ఈ రోజు తన స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోలోని ఎంపిక చేసిన మోడళ్ల ధరలను నవంబర్ 15, 2026 నుండి పెంచుతున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా ధరల పట్ల సున్నితంగా ఉండే విభాగాల్లో వ్యయ ఒత్తిళ్లు కొనసాగుతున్నందున, కంపెనీ వాటి ప్రభావాన్ని అంచనా వేస్తూనే వినియోగదారులకు అందుబాటు ధరలను కొనసాగించడానికి కృషి చేసింది. అయితే, ఇన్‌పుట్ ఖర్చులు అధిక స్థాయిలోనే ఉండటంతో, అందుబాటు ధర మరియు ఉత్పత్తి అనుభవం మధ్య స్థిరమైన సమతుల్యతను కాపాడేందుకు కంపెనీ మరో మితమైన ధర సర్దుబాటు చేపట్టింది. ధరలు రూ. 3,000 వరకు పెరగనున్నందున, వినియోగదారులు తమకు నచ్చిన ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్‌లను ప్రస్తుత ధరలకే కొనుగోలు చేయడానికి ఇదే ఉత్తమ సమయం. సవరించిన ధరల ప్రకారం, ఏఐ ప్లస్ పల్స్ 2 ఎఫ్ఈ, పల్స్ 2, నోవా 5 జీ, నోవా 2 నియో 5 జీ, నోవా 2 పవర్ 5 జీ, నోవా 2 ప్రో 5 జీ, నోవా 2 అల్ట్రా 5 జీ లోని ఎంపిక చేసిన వేరియంట్ల ధరలు రూ. 1,000 నుండి రూ. 3,000 వరకు పెరుగుతాయి. ఏఐ ప్లస్ నోవా ఫ్లిప్ 5జీ ధర రూ. 49,999 వద్దే మారకుండా ఉంటుంది. పరిశ్రమలో సవాళ్లు ఉన్నప్పటికీ, భారతీయ వినియోగదారులకు బలమైన ధర అనుభవ విలువను అందించడానికి ఏ ఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ కట్టుబడి ఉంది. కంపెనీ విడిభాగాల ఖర్చులు మరియు మార్కెట్ పరిస్థితులను పర్యవేక్షిస్తూనే, అందుబాటులో ఉండే సాంకేతికత, నమ్మకమైన పనితీరు మరియు వినియోగదారులకు దీర్ఘకాలిక విలువపై దృష్టి కొనసాగిస్తుంది.

వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ జెడ్పీ చైర్మన్ పిరియా విజయ



కవిటి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కవిటి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎమ్మెల్సీ నర్తు రామారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పిరియా విజయ బీ-ఫారాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో కవిటి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కడియాల ప్రకాష్ పాల్గొన్నా రు .ఈ సందర్భం గా అభ్యర్థులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిని ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కవిటి మండలంలో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రజాస్వామ్య విలువలను పాటిస్తూ ఎన్నికల్లో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. బీ-ఫారాల అందజేతతో ఎంపీటీసీ ఎన్నికల బరిలో ఉన్న పార్టీ అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారించనున్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో గంభీరం రిజర్వాయర్ పరిసర ప్రజలు వెళ్లవద్దు : సీఐ ఎర్రం నాయుడు

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : ఆనందపురం మండల ప్రజలకు మరియు ముఖ్యంగా గంభీరం రిజర్వాయర్ పరిసర ప్రాంత ప్రజలకు, మత్స్యకారులకు, బోనీ గ్రామ పంచాయతీ ప్రజలకు గంభీరం రిజర్వాయర్ పరిసర ప్రాతాలకు వెళ్లవద్దని మంగళవారం ఆనందపురం సీఐ ఎర్రం నాయుడు విజ్ఞప్తి. చేసారు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఆనందపురం మండల ప్రజలు మరియు ముఖ్యంగా గంభీరం రిజర్వాయర్ పరిసర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు, బోనీ గ్రామ పంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆనందపురం పోలీసులు సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని సమయంలో రిజర్వాయర్ లోకి చేపల వేటకు వెళ్లడం, నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లడం, రిజర్వాయర్ గట్లు మరియు ప్రమాదకర ప్రాంతాల వద్దకు వెళ్లడం చేయరాదని తెలిపారు. ప్రజలు, మత్స్యకారులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:లిసీఐ ఎర్ర నాయుడు క్రింది విధంగా చేసారు 1. మత్స్యకారులు తదుపరి అధికారిక సూచనలు వచ్చే వరకు రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. 2. రిజర్వాయర్ నీటి మట్టం పెరిగే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా



ఉండాలి. 3. పిల్లలను రిజర్వాయర్, నీటి కాలువలు, చెరువులు మరియు ప్రమాదకర ప్రాంతాల వద్దకు వెళ్లనివ్వకూడదు. 4. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల సమీపంలో ఉండకూడదు. 5. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. 6. అధికారులు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించి, అవసరమైనప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ఆనందపురం పోలీస్ స్టేషన్ సీఐ విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తాం : కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అర్నాబ్ తుపాను నేపథ్యంలో జిల్లాలో, నగర పరిధిలో మంగళవారం రాత్రి 9.00 గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తాం. ప్రజలు సహకరించాలి. అనవసర ప్రయాణాలు చేయరాదు. రాత్రి నుంచి తుపాను తీవ్రత పెరగనున్న నేపథ్యంలో నిర్ణయం

దక్షిణ భారత ప్రసిద్ధ వంటకం రిబ్బన్ పకోడీ స్ఫూర్తితో సరికొత్త స్నాక్‌ను పరిచయం చేసిన కుర్‌కురే



విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : పెప్సికో ఇండియాకు చెందిన ప్రముఖ స్వదేశీ బ్రాండ్ కుర్‌కురే దక్షిణ భారతదేశంలో ఎంతో ఆదరణ పొందిన రిబ్బన్ పకోడీ స్ఫూర్తితో, తనదైన ప్రత్యేక రుచిని జోడించి రూపొందించిన సరికొత్త కుర్‌కురే రిబ్బన్ పకోడీని మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యమిస్తూ చేపట్టిన నూతన ఆవిష్కరణల్లో భాగంగా ఈ ఉత్పత్తిని పరిచయం చేసింది. రిబ్బన్ పకోడీని ఎంపిక చేసుకోవడం వెనుక వినియోగదారుల అభిరుచులకు సంబంధించిన ఒక ముఖ్యమైన అవగాహన ఉంది. చిరుతిళ్ల విషయానికి వస్తే కొత్తదనంతో పాటు సుపరిచితమైన రుచులకు కూడా వినియోగదారులు అంతే ప్రాధాన్యం ఇస్తారు. ఈ రెండు అంశాలను మేళవిస్తూ కుర్‌కురే రిబ్బన్ పకోడీని రూపొందించారు. బియ్యప్పిండితో పాటు మినపప్పు, శనగపప్పు, పెసరపప్పు వంటి మూడు రకాల పప్పుధాన్యాలను ఉపయోగించి దీనిని తయారు చేశారు. పిండిలో నువ్వులు, మిరియాలు కలపడం ద్వారా ప్రత్యేకమైన రుచిని అందించారు. దీనికి అదనంగా గుంటూరు మిరపకాయల ఘాటును జోడించి మరింత చట్పటా రుచిని తీసుకొచ్చారు. రైస్ బ్రాన్ ఆయిల్‌తో తయారు చేసిన ఈ స్నాక్‌లో పామాయిల్‌ను ఉపయోగించలేదు. అలాగే కృత్రిమ రంగులు, కృత్రిమ ఫ్లేవర్లను జోడించలేదు. కరకరలాడే ప్రతి రిబ్బన్ పకోడీలో దక్షిణ భారతదేశపు సంప్రదాయ చిరుతిండి రుచితో పాటు కుర్‌కురే కు ప్రత్యేకమైన సరదా, ఉత్సాహభరితమైన అనుభూతిని అందించేలా రూపొందించారు.

ఈ సందర్భంగా పెప్సికో ఇండియా కుర్‌కురే (ఆర్) మార్కెటింగ్ డైరెక్టర్ అంకిత్ అగర్వాల్ మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశంలోని వినియోగదారులు తమ ఆహార సంప్రదాయాల పట్ల ఎంతో గర్వంగా ఉంటారు. అలాంటి సంప్రదాయ చిరుతిళ్లలో రిబ్బన్ పకోడీ ఒకటి. ఇది వారికి సుపరిచితమైన రుచులను, చిన్ననాటి జ్ఞాపకాలను, ఆనందాన్ని గుర్తుచేస్తుంది. పూర్తి స్వదేశీ బ్రాండ్‌గా కుర్‌కురే భారతదేశంలోని విభిన్న ఆహార సంస్కృతులను వేడుకగా జరుపుకునేందుకు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. కుర్‌కురే రిబ్బన్ పకోడీ ద్వారా దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ చిరుతిండి నుంచి స్ఫూర్తి పొంది, దానికి కుర్‌కురే ప్రత్యేకతను జోడించి సరికొత్త రూపంలో వినియోగదారుల కు అందిస్తున్నాం.

ప్రాంతీయ రుచుల స్ఫూర్తితో వినూత్న ఉత్పత్తులను రూపొందిస్తూ, వినియోగదారులకు కొత్తదనంతో పాటు తమ ప్రాంతానికి చెందిన అసలైన రుచులను అందించాలనే మా నిబద్ధతకు ఈ ఆవిష్కరణ నిదర్శనం" అని తెలిపారు. కుర్‌కురే రిబ్బన్ పకోడీ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోని స్థానిక కిరాణా దుకాణాల్లో అందుబాటులోకి రానుంది. ఇది 28 గ్రాముల ప్యాక్ రూ. 10కు, 56 గ్రాముల ప్యాక్ రూ. 20కు లభించనుంది.

రిఫ్రిజిరేటర్ల సాంకేతికతలో వర్ల్‌పూల్ ఒక విప్లవాత్మక ఆవిష్కరణ

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : భారతదేశంలోని ప్రముఖ గృహోపకరణాల తయారీ సంస్థల్లో ఒకటైన వర్ల్ పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తాజాగా విడుదల చేసిన లగ్జూరియమ్ శ్రేణి 4 డోర్ ఫ్రిజ్‌లలో సరికొత్త సాంకేతికతను తీసుకొచ్చింది. విర్ల్ పూల్ సొంత సిక్స్త్ సెన్స్ ఏఐ టెక్నాలజీతో పనిచేసే భారత్‌లోనే తొలి తాజాదనం గుర్తింపు టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. భారత్‌లోనే అభివృద్ధి చేసిన ఈ సరికొత్త, ప్రత్యేకమైన టెక్నాలజీ.. నేటి భారతీయ వంటగదుల్లో ఎదురయ్యే ఓ సాధారణ సమస్యకు పరిష్కారం చూపుతుంది. ఒకేసారి ఎక్కువగా కొనుగోలు చేసిన పండ్లు, కూరగాయలను ఫ్రిజ్‌లో పెట్టి మర్చిపోవడం వల్ల అవి పాడైపోయి, ఆహారం వృథా అవుతుంటుంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకునేలా దీన్ని రూపొందించారు. సమయం తక్కువగా ఉండే భారతీయ కుటుంబాలు వారానికి ఒకసారి చేసే కిరాణా కొనుగోళ్లలో భాగంగా పండ్లు, కూరగాయలను ఎక్కువ మొత్తంలో



కొనుగోలు చేసి, ఫ్రిజ్‌లో నిల్వ చేసుకుంటుంటారు. అయితే, ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కొన్ని పండ్లు, కూరగాయలు తెలియకుండానే పండిపోవడం మొదలవుతుంది. దీంతో ముందుగా ఏవి తినాలో తెలుసుకోవడానికి వినియోగదారులు తరచూ ఫ్రిజ్‌ను చెక్ చేయాల్సి వస్తుంది. దీంతో అవసరం లేకుండానే ఆహారం వృథా కావడం లేదా ఇప్పటికే అతిగా పండిపోయిన పండ్లు, కూరగాయలను తినాల్సి రావడం జరుగుతోంది. ఫలితంగా రోజువారీగా ఆహారాన్ని నిర్వహించుకోవడం మరింత కష్టంగా మారుతోంది. విర్ల్ పూల్ ఆరవ సెన్స్ ఏఐ టెక్నాలజీ తాజాదనాన్ని గుర్తించడంలో తెలివైన సాంకేతికతను అందిస్తుంది. ఫ్రిజ్‌లోని ఆహారం తాజాదనంలో వచ్చే మార్పులను గుర్తించి, వాటిపై శ్రద్ధ పెట్టాల్సిన సమయం వచ్చినప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తుందని విర్ల్ పూల్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ తెలిపారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే పిలుపు

లావేరు , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అర్నబ్ తుఫాన్ కారణంగా ఎచ్చెర్ల స్థానిక ప్రజానీకం అందరు కూడా అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో తెలిపారు సే విధంగా ప్రజలందరూ కూడా జాగ్రత్తతో వృద్ధులు పిల్లలు అందరు కూడా అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటికి రాకూడదని చెప్పారు మీరు జాగ్రత్తతో ఆహార పదార్థాలు మంచినీరు అవసరమైన వారు మందు బిల్లలు జాగ్రత్తగా నిల్వ ఉంచుకోవాలని తెలిపారు 27 28 తేదీల్లో బలంగా తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు ఎవరు కూడా బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్ళేటప్పుడు గాలికి విద్యుత్ తీగలు తెగిపోవడం జరుగుతుంది అవి కుమ్మకుండా రైతులు జాగ్రత్త వహించాలని కోరారు సంబంధిత అధికారులు తుఫాను హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు మెసేజ్ ద్వారా అందించడం జరుగుతుందని సూచించారు సముద్ర తీరాన మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లో వేటకు వెళ్లకుండా రెండు రోజులు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు అవసరమైతే వారికి ఎటువంటి సహాయం కావాలన్నది అధికారులను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు ఏది ఏమైనప్పటికీ ప్రజానీకం అందరికీ నష్టం వాటిల్లకుండా ప్రతిక్షణం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు

గొలుగొండ మండలం లో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల

గొలుగొండ , అక్టోబర్ 27 (మనం న్యూస్) : గొలుగొండ మండలం లో ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల. ఏ ఎల్ పురం 1సెగ్మెంట్ పెదపూడి పాప టిడిపి పెదపూడి శివ సత్యనారాయణ వైసిపి , ఏ ఎల్ పురం 2 సెగ్మెంట్ యర్రంశెట్టి వెంకట కనక లక్ష్మి టిడిపి, లోచల సుజాత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , ఏ ఎల్ పురం 3 సెగ్మెంట్ చిటికెల తారక వేణు గోపాల్ టిడిపి , పోలిరెడ్డి గోవింద వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పాతకృష్ణా దేవిపేట దుంపలాపూడి భవానీ జనసేన పార్టీ పసగడుగుల దేవి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , లింగంపేట సెగ్మెంట్ వంతు సత్యవతి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , మరిశా (సెగ్గె)జగదాంబ జనసేన పార్టీ , చోద్యం సెగ్మెంట్ దేవాడ శేషు తెలుగుదేశం పార్టీ , నల్లబెల్లి శ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , కొత్తమల్లంపేట సెగ్మెంట్ , బొడ్డు సీత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , బొడ్డు రమణి తెలుగుదేశం పార్టీ , గొలుగొండ సెగ్మెంట్ కసిపల్లి అప్పారావు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , గాదె నాగ వెంకట లక్ష్మీ బీజేపీ , జోగంపేట సెగ్మెంట్ గుడివాడ రామకృష్ణ టిడిపి , వేచలపు శ్రీను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , పాతమల్లం పేట సెగ్మెంట్ , మాకిరెడ్డి విజయలక్ష్మి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , భీమిరెడ్డి శ్రీ లక్ష్మీ టిడిపి , చీడిగుమ్మ సెగ్మెంట్ కామిరెడ్డి రామకృష్ణ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , సుర్ల రాజు బాబు టిడిపి , గుండుపాల సెగ్మెంట్ కొరుప్రోలు నూకరత్నం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ , మాకిరెడ్డి నాగమణి టిడిపి , కొత్త ఎల్లవరం సెగ్మెంట్ కొల్లు గోవిందరావు టిడిపి,శెట్టి పెద పైడియ్య వైయస్సార్ కాంగ్రెసు పార్టీ, పాకలపాడు సెగ్మెంట్ మూకల వెంకట లక్ష్మీ టిడిపి , మార్పు సమదర్శిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఏటిగైరంపేట సెగ్మెంట్ కోదురు పాంచాలి టిడిపి , బండి కార్తిక్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , పొటుకూరు పార్వతి సిపిఐ గొలుగొండ జెడ్పీటీసీ అభ్యర్థులు గోర చంద్రశేఖర్ టిడిపి జెడ్పీటీసీ , మదాల ప్రవీణ్ కుమార్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ

బ్లాస్ట్ బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం

- బాధితులకు అన్ని విధాలా అండగా జిల్లా యంత్రాంగం
- మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం, దెబ్బతిన్న ఇళ్లకు రూ. 10 వేల చొప్పున నగదు సహాయం, టార్పాలిన్ల పంపిణీ

పాడేరు , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలో రహదారి నిర్మాణ పనుల సందర్భంగా జరిగిన బ్లాస్ట్ ఘటనలో బాధిత కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా అండగా నిలిచి తక్షణ సహాయం అందించింది. ఘటనలో మృతి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మొత్తం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఇళ్లు దెబ్బతిన్న వారికి కూడా సహాయక చర్యలు చేపట్టారు.

మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

బ్లాస్ట్ ఘటనలో మృతి చెందిన ఏడుగురి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఇందులో రూ. 50,000 నగదు రూపంలో, రూ. 4,50,000 చెక్కు రూపంలో కాంట్రాక్టర్ తరఫున అందజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా నిలిచేందుకు చర్యలు చేపట్టారు.



దెబ్బతిన్న ఇళ్లకు తక్షణ సహాయం

బ్లాస్ట్ ఘటన కారణంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు తక్షణ సహాయం అందించారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికి రూ. 10,000 చొప్పున నగదు సహాయం అందించడంతో పాటు, తాత్కాలిక రక్షణ కోసం సంబంధిత శాఖ ద్వారా టార్పాలిన్లు పంపిణీ చేశారు.

పక్కా ఇళ్ల మంజూరుకు సిఫార్సు

ఇళ్లు దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అర్హులైన బాధిత కుటుంబాలకు పక్కా ప్రభుత్వ గృహాలు మంజూరు చేసేందుకు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయనున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, వారి పునరావాసానికి అవసరమైన చర్యలు చేపట్టడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. బాధితులు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

కవిటిలో ఎన్నికల బరిలో 51 మంది అభ్యర్థులు

- కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పాందల కృష్ణారావు.
- నామినేషన్ ఉపసంహరించుకున్న జనసేన అభ్యర్థి లోళ్ల రాజేష్..
- రజనీ కుమార్ దలైకి బీ-ఫారం అందజేసిన ధర్మాన ప్రసాదరావు



కవిటి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కవిటి మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఈ ప్రక్రియ అనంతరం ఎన్నికల బరిలో మిగిలిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్ చంద్రశేఖరరావు వెల్లడించారు. మొత్తం 119 నామినేషన్లు దాఖలు కాగా, 62 ఉపసంహరణలు నమోదయ్యాయని తెలిపారు. ఆరు డబుల్ నామినేషన్లు ఉండగా, చివరికి 51 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు వివరించారు.

టీడీపీ నుంచి 17 మంది.. జనసేన నుంచి నలుగురు.

కవిటి మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు కూటమి తరఫున టీడీపీ 17 స్థానాల్లో, జనసేన నాలుగు స్థానాల్లో, బీజేపీ ఒక స్థానంలో అభ్యర్థులను నిలిపింది. మరోవైపు వైఎస్సార్‌సీపీ మొత్తం 22 స్థానాల్లో పోటీ చేస్తోంది. వీరితోపాటు ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీటీసీ ఎన్నికల పోటీకి రంగం సిద్ధమైంది.

కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పొందల కృష్ణారావు

జడ్పీటీసీ స్థానానికి కూటమి తరఫున టీడీపీ అభ్యర్థి పొందల కృష్ణారావు పోటీ చేయనున్నారు. జనసేన అభ్యర్థి లోళ్ల రాజేష్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో జడ్పీటీసీ స్థానంలో కూటమి తరఫున పొందల కృష్ణారావు బరిలో నిలిచారు.

రజనీ కుమార్ దలైకి బీ-ఫారం

వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి రజనీ కుమార్ దలైకి సీనియర్ నాయకుడు ధర్మాన ప్రసాదరావు బీ-ఫారం అందజేశారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ప్రచారంపై దృష్టి సారించనున్నారు. గ్రామస్థాయిలో ఓటర్లను కలుసుకుంటూ

తుఫాన్ ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు.. వృద్ధుడి మృతి..!

గాజువాక మంగళపాలెంలో విషాదం.. నీటిలో విద్యుత్ వైర్లతో ప్రమాదం



విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : తుఫాన్ ప్రభావంతో దువ్వాడ మంగళపాలెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ వైర్లు తెగిపడి నీటిలో ఉండటంతో విద్యుత్ షాక్‌కు గురై అమర పిన్ని దేవుడు (65) అనే వృద్ధుడు మృతి చెందినట్లు సమాచారం. విద్యుత్ వైర్లు నీటిలో ఉండటాన్ని గుర్తించని వృద్ధుడు విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలిసింది. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేజీహెచ్‌కు తరలించారు.

దేవరాపల్లి మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థుల జాబితా విడుదల

టీడీపీ, వైసీపీ మధ్య హోరాహోరీ

దేవరాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : దేవరాపల్లి మండల పరిధిలోని 17 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. 1. ఎ.కొత్తపల్లి: లక్కరాజు కుమారి (టీడీపీ – సైకిల్), చింతల బుల్లి లక్ష్మి (వైసీపీ – ఫ్యాన్) 2. చింతలపూడి: శెట్టి అప్పలకొండ (టీడీపీ – సైకిల్), గురునాధు మహేశ్వరరావు (వైసీపీ – ఫ్యాన్), మొలగుమ్ము ఎర్నాయుడు (సీపీఎం) 3. దేవరాపల్లి–I: రాజు దీవి (టీడీపీ – సైకిల్), వరదపురెడ్డి వెంకటలక్ష్మి (వైసీపీ – ఫ్యాన్) 4. దేవరాపల్లి–II: సన్యాసిరావు పొట్టేల (టీడీపీ – సైకిల్), సన్యాసిరాజు కాటపల్లి (వైసీపీ – ఫ్యాన్) 5. గరిసింగి: పోడెల అప్పన్నదొర (టీడీపీ – సైకిల్), అన్నపూర్ణ పోడెల (వైసీపీ – ఫ్యాన్) 6. కలిగొట్ల: కొమర బాబురావు (టీడీపీ – సైకిల్), బూరే బాబురావు (వైసీపీ – ఫ్యాన్) 7. కాశీపురం: చిటిమ రెడ్డి సత్యవేణి (టీడీపీ – సైకిల్), దాసరి గోపి (వైసీపీ – ఫ్యాన్), పరవాడ రవి, మతల రాజాబాబు (స్వతంత్రులు) 8. కొత్తపెంట: బర్ల సింహాచలం నాయుడు (టీడీపీ – సైకిల్), రెడ్డి దొరబాబు (వైసీపీ – ఫ్యాన్) 9. ఎం.ఆలమండ: నెక్కెళ్ళ చెల్లమ్మ (టీడీపీ – సైకిల్), దాడి లత (వైసీపీ – ఫ్యాన్), పెద్దాడ అమని (స్వతంత్ర) 10. మామిడిపల్లి: పోతల



ప్రకాశం (టీడీపీ – సైకిల్), యలమంచిలి సత్యవతి (వైసీపీ – ఫ్యాన్) 11. మారేపల్లి: అల్లు సరోజ (టీడీపీ – సైకిల్), అప్పగడ్డ అనురాధ (వైసీపీ – ఫ్యాన్) 12. ముసిడిపల్లి: సోమి రెడ్డి గోవింద (టీడీపీ – సైకిల్), గంగ భవాని పోతల (వైసీపీ – ఫ్యాన్) 13. పెదదంపల్లి: చేదలపు నాగసత్య వేణి (టీడీపీ – సైకిల్), లొంగలి నారాయణమ్మ (వైసీపీ – ఫ్యాన్) 14. రైవాడ: చల్లా కృష్ణవేణి (టీడీపీ – సైకిల్), సాయి దాలిబోయిన (వైసీపీ – ఫ్యాన్) 15. తెనుగుపూడి: విస్సరపు మహేష్ (జనసేన – గ్లాసు), కాట పాము వెంకట సత్యనారాయణ (వైసీపీ – ఫ్యాన్) 16. వాకపల్లి: ద్వారపురెడ్డి రాజ్యలక్ష్మి (టీడీపీ – సైకిల్), బుగత రాజేశ్వరి (వైసీపీ – ఫ్యాన్) 17. వేచలం: వేచలపు శాంతి (టీడీపీ – సైకిల్), వేచలపు సత్యవతి (వైసీపీ – ఫ్యాన్)

భారీ వర్షాల నేపథ్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా 24 గంటలూ పనిచేసే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

- ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు యంత్రాంగం అప్రమత్తం

- అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించండి : జిల్లా కలెక్టర్ టి.నిషాంతి, ఐ.ఏ.ఎస్



పాడేరు , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 27 నుంచి 29వ తేదీ వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో 24 గంటలూ పనిచేసే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి. నిషాంతి, ఐ.ఏ.ఎస్. తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, రహదారులు తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రోనంకి కుర్మనాథ్, ఐ.ఏ.ఎస్., సబ్ కలెక్టర్ కె. చరణ్జీవి నాగ వెంకట సాహిత్ సందర్శించి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జి. జయకృష్ణతో పాటు విధుల్లో ఉన్న సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులు, క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం, అత్యవసర ఫిర్యాదులు, సహాయక చర్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లాలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అరకు వ్యాలీ, చింతపల్లి ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచినట్లు సబ్ కలెక్టర్ వివరించారు. కలెక్టరేట్ 24 గంటల కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు ప్రజలు భారీ వర్షాలు, రహదారులపై చెట్లు పడిపోవడం, కొండచరియలు విరిగిపడటం, వరదలు, ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని కింది నంబర్లకు తెలియజేయవచ్చు. ల్యాండ్‌లైన్: 08935-293448 మొబైల్: 9281856953 ప్రజల నుంచి అందే సమాచారాన్ని సంబంధిత అధికారులకు చేరవేసి, తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు కంట్రోల్ రూమ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారు. జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ -- షిఫ్టుల వారీగా విధుల నిర్వహణ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో నిరంతర పర్యవేక్షణ కోసం అధికారులను షిఫ్టుల వారీగా నియమించారు. 27.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎం. అర్జున్, సీనియర్ అసిస్టెంట్ -- 9391319286 ఎల్. చక్రధర్, జూనియర్ అసిస్టెంట్ -- 7095239800 27.10. 2026 -- రాత్రి 8 గంటల నుంచి 28.10.2026 ఉదయం 8 గంటల వరకు ఎస్. రామచందర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ -- 8330952115 ఎస్. వెంకట బాబు, టైపిస్ట్ -- 7382323241 28.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎస్. వసంతరావు, సీనియర్ అసిస్టెంట్ -- 9493415670 ఎస్. దిలీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ -- 7981301820 28.10.2026 -- రాత్రి 8 గంటల నుంచి 29.10.2026 ఉదయం 8 గంటల వరకు బి.వి. గిరి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ -- 9494162450 కె. దినేష్ కుమార్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ -- 9440603641 29.10.2026 -- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పి. కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ -- 9494372648 పి. సత్యారావు, సీనియర్ అసిస్టెంట్ -- 9014350957 29.10.2026 -- రాత్రి 8 గంటల నుంచి 30.10.2026 ఉదయం 8 గంటల వరకు ఐ.వి.జి. రాజేష్, జూనియర్ అసిస్టెంట్ -- 9121413829 మండలాల వారీగా కంట్రోల్ రూమ్ బాధ్యతలు మండల స్థాయి కంట్రోల్ రూమ్‌ల పర్యవేక్షణ బాధ్యతలను డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, అల్లూరి జిల్లా నిర్వహిస్తారు. పర్యవేక్షణ అధికారి: డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, అల్లూరి జిల్లా చరవాణి: 9491030588 మండలాల వారీగా నియమించిన అధికారులు, వారి నంప్రదింపు నంబర్లు: అనంతగిరి: కె. శ్రీరామచంద్రమూర్తి, డీఆర్‌డీఏ -- 7680089340 అరకు వ్యాలీ: జె. నీలకంఠం, సీసీ, డీఆర్‌డీఏ -- 7013438379 చింతపల్లి: బి. కృష్ణారావు, సీసీ, డీఆర్‌డీఏ -- 8500358601 డుంబ్రిగుడ: జె. పూర్ణిమ, మహిళా పోలీస్, ఎస్‌జీఎస్ డబ్ల్యూ -- 8331845469 జి. మాడుగుల: ఎస్. శ్రీనివాసరావు, అడ్మిన్, డీఆర్‌డీఏ -- 9100067058 జి.కె. వీధి: కె. నిర్మలకుమారి, మహిళా పోలీస్, ఎన్‌జీఎన్‌డబ్ల్యూ -- 9642697944 హుకుంపేట: కె. పైడిరాజు, డీవైఎస్ఓ, పోలీస్ -- 9492519776 కొయ్యూరు: ఆర్. రామ్మూర్తి, ఆర్ఎస్‌డీటీ, రెవెన్యూ -- 9441216405 ముంచంగి పుట్టు: జి. హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ -- 9492453522 పాడేరు: సీహెచ్. అర్చన ప్రియ, టైపిస్ట్, రెవెన్యూ -- 8500176328 పెదబయలు: లక్ష్మీయ్య, మండల్ తహశీల్దార్, పెదబయలు మండల కంట్రోల్ రూమ్ అధికారికి సంబంధించిన ఫోన్ 8991122383 నంబర్‌ను నంబంధిత అధికారులు ధృవీకరించి అందుబాటులో ఉంచాల్సి ఉంది.

రహదారుల పునరుద్ధరణకు తక్షణ చర్యలు

భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతిన్నా, రాకపోకలకు అంతరాయం కలిగినా, కొండచరియలు విరిగిపడినా సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలి. అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి.

పునరావాస కేంద్రాలు, వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలి

వర్షాల కారణంగా ముంపు లేదా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలను అవసరమైనప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తాత్కాలిక పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలి. బాధితులకు తాగునీరు, ఆహారం, అవసరమైన మందులు, పాముకాటు నివారణకు ఉపయోగించే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. మండల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి అవసరమైన సహాయాన్ని అందించాలి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో ప్రజలు చెరువులు, వాగులు, వంకలు, కల్వర్టులు, నీరు ప్రవహించే రహదారులను దాటేందుకు ప్రయత్నించకూడదు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులకు దూరంగా ఉండాలి. అధికారులు సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలి. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే ధృవీకరించని వార్తలు, పుకార్లను నమ్మవద్దని, ప్రభుత్వ అధికారిక వర్గాలు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను మాత్రమే అనుసరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు 08935-293448 లేదా 9281856953కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

111 వ వార్డులో కొణతాల విస్తృత ప్రచారం

అనకాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : జీవీఎంసీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ 111వ వార్డు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. . ఈ సందర్భంగ వీధులు, పరిసర ప్రాంతాల్లో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోద రవి తో తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను కలుసుకొని గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయా ప్రాంతాల్లో కూటమి తరఫున ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.



ఫీల్ లైక్ ఎ గర్ల్ అగైన్' నినాదంతో పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : మహిళలు తమ బాల్యంతో ముడిపెట్టుకునే ఆనందం, స్వేచ్ఛ, స్నేహాన్ని వేడుక చేసుకుంటూ, ఈ మధుర జ్ఞాపకాలను పురస్కరించుకుని, 'ఫీల్ లైక్ ఎ గర్ల్ అగైన్' అనే హృద్యమైన కొత్త బ్రాండ్ ప్రచారాన్ని పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ ఆవిష్కరించింది. ఈ ప్రచారంపై మారికో లిమిటెడ్ ఇండియా సీఎంఓ విక్రమ్ కర్వాల్ వ్యాఖ్యానిస్తూ, "నేటి వినియోగదారులు తమ అవసరాలను మాత్రమే కాకుండా, వారి జీవితాలను తీర్చిదిద్దే భావోద్వేగాలను, జ్ఞాపకాలను కూడా అర్థం చేసుకునే బ్రాండ్‌ల కోసం చూస్తున్నారు. పొడవాటి జుట్టు తరచుగా బాల్యంలోని మధురమైన జ్ఞాపకాలతో ఒక బల మైన అనుబంధంగా పనిచేస్తుందనే దృక్పథం ఆధారంగా 'ఫీల్ లైక్ ఎ గర్ల్ అగైన్' రూపొందించబడింది. ఈ ప్రచారం ద్వారా, అందమై



న పొడవాటి జుట్టు ప్రేరేపిం చగల ఆత్మవిశ్వాసం, సౌందర్యం, స్వేచ్ఛకు జీవం పోసేందుకు, సాంస్కృతికంగా ప్రతిధ్వనించే ఒక కథను ఉపయోగించి ఆ భావోద్వేగ బంధాన్ని మేం వేడుకగా చేసుకుంటు న్నాం. బ్రాండ్ ప్రధాన వాగ్దానానికి కట్టుబడి ఉంటూనే, వినియోగదారులతో గాఢంగా అనుసంధానం అయ్యే అర్థవంతమైన కథలను రూపొందించడంపై మా నిరంతర దృష్టిని ఈ ప్రచారం ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. ఈ సినిమాటిక్ వేడుకకు ప్రధాన ఆకర్షణ గౌతమ్ వాసుదేవ్ మీనన్. తనదైన ముద్రతో కూడిన కథాంశాలు, మహిళల పాత్రలను తీర్చిదిద్దే చిరస్మరణీయ శైలితో ఆయన దక్షిణ భారత సినిమాలో అత్యంత ఆదరణ పొందిన దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. ఫీల్ లైక్ ఎ గర్ల్ అగైన్' కార్యక్రమంతో, పారాచూట్ అడ్వాన్స్‌డ్ గోల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఈ క్యాంపెయిన్‌కి (ప్రచార చిత్రానికి) తన ప్రత్యేకమైన భావోద్వేగ స్పర్శను జోడిస్తూ, గౌతమ్ ముగ్గురు స్నేహితుల కథను ఆవిష్కరించారు. తమ దైనందిన జీవితాల నుంచి కాస్త విరామం తీసుకొని, తీరప్రాంతంలో స్వేచ్ఛగా పరిగెడుతూ, డాన్స్ చేస్తూ, ఆడుకుంటూ, ఊగుతున్న తమ పొడవైన జడలతో వారు తమ చిన్ననాటి సంతోషాలను మళ్లీ అనుభవించే దృశ్యాలను ఆయన ఇందులో ఎంతో అందంగా మలచారు. తన అనుభవాన్ని పంచుకుంటూ, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇలా అన్నారు, "ఈ ప్రచారంలోని సందేశంలో ఉన్న అందమైన సరళత నన్ను దీనికి ఆకర్షించింది. వయసుతో సంబంధం లేకుండా, ప్రతి మహిళలోనూ నవ్వడానికి, ఆడుకోవడానికి, స్వేచ్ఛగా ఉండటానికి అర్హత ఉన్న ఒక చిన్నారి ఉంటుంది. స్నేహం, పాత జ్ఞాపకాలు, సంగీతం, ఆంధ్రప్రదేశ్ సుపరిచితమైన అందం ద్వారా ఆ భావోద్వేగాన్ని నేను ఒడిసి పట్టుకోవాలనుకున్నాను. ఇంతటి అద్భుతమైన కళాకారుల బృందంతో 'ఫీల్ లైక్ ఎ గర్ల్ అగైన్'కు జీవం పోసినందుకు, మహిళలను ఇంత ఆనం దంగా, హృదయ పూర్వకంగా కీర్తించే ప్రచారంలో భాగమైనందుకు నేను గర్వపడు తున్నాను" అని అన్నారు. కార్తీక్ స్వరపరిచిన అనలు సినలు సంగీతం, ఆత్మను హత్తుకునే శ్వేతా మోహన్ గానం, భావోద్వేగ భరితమైన అనంత శ్రీరామ్ సాహిత్యం కలిగిన శక్తివంతమైన సృజనాత్మక బృందం ఈ మ్యూజిక్‌కు మరింత వన్నె తెచ్చింది. ప్రఖ్యాత కొరియో గ్రాఫర్ బృందా మాస్టర్ సంప్రదాయ నృత్యంలో పాతుకు పోయిన అందమైన కొరియోగ్రఫీతో తనదై న ముద్ర వేసి, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు, ఆనందంతో నిండిన ఈ సంగీత అనుభవాన్ని సంపూర్ణం చేశారు.

ద్విచక్ర వాహనం పై నుంచి పడి గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి



విశాఖపట్నం, అక్టోబర్ 27 (మనం న్యూస్): విశాఖపట్నం నగరంలోని ఎం.వి.పి. పోలీస్ స్టేషన్ పరిధిలో గల హెచ్.బి. కాలనీ, సింహాద్రిపురం, ఎల్ఐసీ అపార్ట్‌మెంట్స్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త బేవర గోవింద్ తెలిపిన వివరాల ప్రకారం, ఆయన భార్య బేవర అలివేలు (45) సింహాద్రిపురం, హెచ్.బి. కాలనీలో నివాసం ఉంటూ ఎల్ఐసీ అపార్ట్‌మెంట్స్‌లోని ఒక ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్నారు. ఈ నెల 26.న ఉదయం ఆమె యథా విధిగా పనికి వెళ్లారు. మధ్యాహ్నం పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లేందుకు ఎల్ఐసీ అపార్ట్‌మెంట్స్ బయటకు వచ్చి, తనకు తెలిసిన వ్యక్తి అయిన కల్లా వెంకటేష్ నడుపుతున్న AP40‡J 1406 నంబరు గల టీవీఎస్ ఎక్స్ఎల్-100 ద్విచక్ర వాహనంపై ఎక్కారు. వాహనదారుడు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వల్ల అలివేలు వాహనం పై నుంచి రోడ్డుపై పడిపోయి, తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయమైందని ఆమె భర్త ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ 27.10.2026న మధ్యాహ్నం 02:41 గంటలకు అలివేలు మృతి చెందారు. మృతురాలి భర్త బేవర గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఎం.వి.పి. పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ఎస్.వి. ప్రసాద్ సెక్షన్ 106(1) బి.ఎన్.ఎస్. కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు తదుపరి దర్యా ప్తును ఏ.ఎస్.ఐ. ఎస్. ఆదిరాజు చేపట్టారు.

పొన్నగంటి నాగమణిని గెలిపించండి



అనకాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : మండలం జడ్పిటిసి ఎంపీటీసీలను గెలిపించాలని ప్రచారం జరిగింది. నర్సింగబిల్లీ యన్ జి పాలెం గొబ్బూరు గ్రామంలో జడ్పిటిసి అభ్యర్థి పొన్నగంటి నాగమణి అప్పారావు పాల్గొన్నారు. అప్పారావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలు, మహిళల సంక్షేమానికి అనేక పథకాల ద్వారా అండగా నిలుస్తోందన్నారు. కూటమిపాలన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశామని దేశంలోనే ఏ రాష్ట్రంలోని లేని విధంగా పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్నామని .గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి పాలనలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ . మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ సహకారంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇవన్నీ మన కూటమి నాయకులు అందరూ ప్రజలకు తెలియచెప్పాలన్నారు.

అనకాపల్లి జాతీయ రహదారిపై కూలిన భారీ వృక్షం
20 నిమిషాల్లోనే తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరించిన యంత్రాంగం

- సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన అధికారులు
- సిబ్బంది అధికార యంత్రాంగం పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్



అనకాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అనకాపల్లి జాతీయ రహదారిపై డైట్ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో మంగళవారం ఒక భారీ వృక్షం అకస్మాత్తుగా రహదారికి అడ్డంగా కూలిపడింది. దీంతో హైవేపై వాహనాల రాకపోకలు స్తంభించి తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ సమాచారం అందిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించింది. జోనల్ కమిషనర్ శ్రీ చక్రవర్తి, తహసీల్దార్ ఆనందరావు, అనకాపల్లి ట్రాఫిక్ సీఐ నాగేశ్వరరావు, అనకాపల్లి టౌన్ సీఐ ప్రేమకుమార్ తమ సిబ్బందితో కలిసి హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఆధునిక పరికరాలను ఉపయోగించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కేవలం 20 నిమిషాల వ్యవధిలోనే రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షాన్ని పూర్తిగా తొలగించి, మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను యథావిధిగా పునరుద్ధరించారు. ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి, రికార్డు సమయంలో మార్గాన్ని క్లియర్ చేసిన అధికారులు, సిబ్బంది సమన్వయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ప్రత్యేకంగా అభినం దించారు. విపత్తులు, అత్యవసర సమయాల్లో అధికారులు ఇలాగే అప్రమత్తంగా వ్యవహరిం చాలని ఆయన పేర్కొన్నారు.



విజయనగరం పట్టణంలో జరిగిన శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్తుని మనీ పర్సు పడిపోగా, పోలీసులు వెతికి, కనుగొని, తిరిగి అతడికి వన్ టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కి.చౌదరి, కంట్రోల్ రూం సిఐ వై.వైకుంఠరావు, ఎస్సై దామోదర్ అప్పగించారు : విజయనగరం , అక్టోబర్ 27 (మనం న్యూస్)

తుపాను సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత

ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాలతో అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా పోలీసుల ముమ్మర పర్యవేక్షణ





అనకాపల్లి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : 'అర్నబ్' తుపాను ప్రభావం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా యంత్రాంగం, పోలీసు విభాగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేశాయి. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

బాధిత ప్రజలకు అండగా గౌరవ హోం మంత్రి:

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత గారు సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. బోయపాడు తుపాను పునరావాస కేంద్రాన్ని స్వయంగా సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులతో మాట్లాడారు. వారికి అందుతున్న భోజన, వసతి, వైద్య సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులు, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, అడ్డురోడ్డు ఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ముందస్తు రక్షణ చర్యలు:

వరద ముప్పు ప్రాంతాల పరిశీలన: గత అనుభవాల దృష్ట్యా వరద ముంపునకు గురయ్యే అనకాపల్లి రూరల్ పరిధిలోని వెంకుపాలెం, కుంచంగి గ్రామాలను అనకావల్లి ఎన్డీపీవో (డీఎస్పీ) పి.వి.వి.నరసింహారావు, రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై రవికుమార్ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కాజ్‌వేల పర్యవేక్షణ: బుచ్చెయ్యపేట మండలంలోని విజయరామరాజుపేట, వడ్డాది కాజ్‌వేలను ఎస్డీపీవో పి.వి.వి. నరసింహారావు, బుచ్చెయ్యపేట ఎస్సై మనోజ్ కుమార్ పరిశీలించి, నీటి ప్రవాహం పెరిగితే రాకపోకలను వెంటనే నియంత్రించేలా సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. తీర ప్రాంత గ్రామాల్లో అప్రమత్తత: నర్సీపట్నం ఎస్డీపీవో పి.శ్రీనివాసరావు, నక్కపల్లి రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్.రాయవరం ఎస్సై రమేష్ రేవుపోలవరం గ్రామాన్ని సందర్శించి తుపాను రక్షణ చర్యలపై స్థానికులకు, మత్స్యకారులకు సూచనలు చేశారు. బాధితుల తరలింపు -- అత్యవసర యంత్రాల మోహరింపు: భారీ వర్షాల కారణంగా లంకెలపాలెంలో గుడిసెల్లో నివసిస్తున్న 20 మందిని పరవాడ ఎస్సైలు భీమరాజు, మహాలక్ష్మి సహాయంతో గంగిరెడ్ల కాలనీలోని ఎంపీపీ పాఠశాల పునరావాస కేంద్రానికి తరలించారు. రెవెన్యూ శాఖ సహకారంతో వారికి ఆహారం, నిత్యావసరాలు అందించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు లంకెలపాలెం, రాంకీ జంక్షన్, పరవాడ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో జేసీబీలు, క్రేన్లు, చెట్ల కట్టర్లు, టిప్పర్లను పరవాడ డీఎస్పీ బి.మోహన్ రావు, సీఐ భాస్కరరావు పర్యవేక్షణలో సిద్ధంగా ఉంచారు. తక్షణ స్పందన -- ట్రాఫిక్ పునరుద్ధరణ: ఎలమంచిలి పట్టణ ప్రధాన రహదారిపై భారీ వృక్షం కొమ్మ విరిగిపడటంతో ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, టౌన్ ఎస్సై సావిత్రి వెంటనే స్పందించి సిబ్బందితో కలిసి తొలగించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రాకపోకలను పునరుద్ధరించారు. తుపాను తీవ్రత తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలు పాటించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ కోరారు.







అర్నబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గాజువాక సీఐ వాసు నాయుడు



విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : అర్నబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాను కారణంగా సంభవించే ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని గాజువాక పోలీస్ స్టేషన్ సీఐ వాసు నాయుడు ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు: 1. అనవసర ప్రయాణాలు వద్దు: తుఫాను సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. భారీ వర్షాలు, ఈదురుగాలుల సమయంలో సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలి. 2. విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త: తెగిపడిన విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలి. వాటిని తాకడానికి ప్రయత్నించకూడదు. 3. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వరద నీరు చేరే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు సూచిస్తే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి. 4. చెట్లు, హోర్డింగులకు దూరంగా ఉండాలి: బలమైన గాలులు వీచే సమయంలో చెట్ల కింద, పాత గోడల పక్కన, హోర్డింగుల కింద నిలబడకూడదు. వాహనాలను కూడా అలాంటి ప్రదేశాల్లో పార్కింగ్ చేయకూడదు. 5. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి: నీటితో నిండిన రహదారులు, కల్వర్టులు దాటకూడదు. వాహనాలను నెమ్మదిగా నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలి. 6. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదు: అధికారుల హెచ్చరికలు అమల్లో ఉన్నప్పుడు చేపల వేటకు వెళ్లకూడదు. సముద్ర తీర ప్రాంతాల్లో అలల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు బీచ్‌లకు వెళ్లకూడదు. 7. అత్యవసర వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలి: తాగునీరు, పొడి ఆహారం, టార్చ్‌లైట్, మందులు, మొబైల్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంక్, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. 8. పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ: పిల్లలను బయటకు ఒంటరిగా పంపకూడదు. వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారిని సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి. 9. పుకార్లను నమ్మవద్దు: తుఫానుకు సంబంధించిన తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకూడదు. వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలి. 10. అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందించాలి: ప్రమాదాలు, చెట్లు కూలడం, విద్యుత్ తీగలు తెగిపడటం లేదా ప్రజలు వరదల్లో చిక్కుకోవడం వంటి ఘటనలు జరిగినప్పుడు వెంటనే 112 అత్యవసర సేవలకు సమాచారం అందించాలి. ఈ సందర్భంగా సీఐ వాసు నాయుడు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యమని, తుఫాను సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పోలీస్ శాఖతో పాటు సంబంధిత అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

మావోయిస్టు పార్టీపై విరక్తి.. ముగ్గురు ఏరియా కమిటీ సభ్యుల లొంగుబాటు

- పార్టీలో వివక్ష.. అడవుల్లో ప్రాణభయం.. అగ్రనేతల వ్యక్తిగత పనులతో విసుగు
- మిగిలిన మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి: ఎస్పీ కె. చక్రవర్తి



పోలవరం జిల్లా (చింతూరు , అక్టోబర్ 27 (మనం న్యూస్) : మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం సడలడం, పార్టీలో వివక్ష ఎదురుకావడం, అడవుల్లో పోలీసుల గస్తీ పెరగడంతో ప్రాణభయం వెంటాడటం వంటి కారణాలతో ముగ్గురు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు మంగళవారం పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతల్‌నార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెంటపాడు ప్రాంతానికి చెందిన మాడివి కోయిందే అలియాస్ రజినీ (22), హేమ్ల హిడుమా అలియాస్ దీపక్ (44), కొవ్వాసి జోగి అలియాస్ గంగి (34) లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చింతూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కె. చక్రవర్తి మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీలో గిరిజన నాయకులు వివక్షకు గురవుతున్నారని, అగ్రనేతలు తమతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం పట్ల విసుగు చెందారని తెలిపారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ తగ్గిపోవడం, పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోవడం కూడా లొంగుబాటుకు కారణాలుగా పేర్కొన్నారు. అడవుల్లో పోలీసుల గస్తీ పెరగడం, కొత్త పోలీసు క్యాంపులు ఏర్పాటు కావడంతో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడిందని, ఎప్పుడు ఏం జరుగుతుందోననే భయం మధ్య జీవించాల్సి వస్తోందని లొంగిపోయిన వారు తెలిపినట్లు ఎస్పీ వెల్లడించారు. గుత్తికోయ యువత అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మావోయిస్టు పార్టీలో చేర్చుకుంటున్నారని, తమ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గమనించి సాధారణ జీవితంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారికి ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం అర్హత మేరకు సంక్షేమ పథకాలు, ఇతర సౌకర్యాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. వారు కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా జీవిస్తూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకుని అభివృద్ధి బాటలో నడిచేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. లొంగిపోయిన వారికి అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఆయుధాలు వీడి సాధారణ జీవితంలోకి రావాలి : ఎస్పీ కే చక్రవర్తి

ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో అడవుల్లో ఉంటూ ప్రాణాలను పణంగా పెట్టడం వల్ల సాధించేదేమీ లేదని ఎస్పీ కె. చక్రవర్తి మిగిలిన మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ప్రజలంతా కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా జీవిస్తున్నారని, మావోయిస్టులు కూడా ఆయుధాలు వీడి సమాజంలో కలిసిపోవాలని సూచించారు. ఇంకా పార్టీలో కొనసాగుతున్న వారు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని స్వచ్ఛందంగా బయటకు రావాలని, సమీప పోలీస్‌స్టేషన్ లేదా జిల్లా పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలతో కలిసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఇన్‌చార్జి ఓఎస్‌డీ జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్, చింతూరు ఎస్‌డీపీఓ కె. ఉదయ పావని, సీఐ సీహెచ్. గోపాలకృష్ణ, ఎస్ఐ ఎం. సంతోష్ కుమార్, సీఆర్‌పీఎఫ్ 42వ బెటాలియన్ అధికారులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం..ప్రలోభాలకు అమ్ముడుపోవద్దు!

- డబ్బు, మద్యం కంటే ప్రజాస్వామ్యమే ముఖ్యం
- ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి: చెన్నూరు మల్లేశ్వరరావు



కవిటి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన ఆయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలని సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు సూచించారు. ఓటును నోటుకో, మద్యం ప్రలోభానికో అమ్ముకోవద్దని, ఆలోచించి ఓటు వేయడం ద్వారా సమాజ భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యక్తిగత నేపథ్యంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులు మరియు, ప్రజా సమస్యలపై అవగాహన, సమాజ అభివృద్ధికి కృషి చేసే నిబద్ధతను పరిశీలించాలని సూచించారు. కేవలం డబ్బు, మద్యం వంటి తాత్కాలిక ప్రలోభాలకు ఆకర్షితులై ఓటు వేస్తే, భవిష్యత్తులో నష్టపోయేది మనమే అని పేర్కొన్నారు. ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి వస్తాయని, ఆ సమయంలో తీసుకునే నిర్ణయం ప్రజల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ముందుగానే ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని మంచి వ్యక్తులను ఎన్నుకోవడం ముఖ్యమన్నారు. ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెన్నూరు మల్లేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో కోరారు.



అనుక్షణం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- 29వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 70-80 కి.మీ. వేగంతో గాలులు.. 90 కి.మీ. వరకు గాలివానలు వీచే సూచన
- రెస్క్యూ, సహాయక చర్యలకు అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలి
- కలెక్టరేట్, జీవీఎంసీ, క్షేత్రస్థాయిలో 24 గంటల పాటు పనిచేసే కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 29వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితుల నేపథ్యంలో గంటకు 70-80 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు జారీ అయిన నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్, జీవీఎంసీ, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, రవాణా, పంచాయతీరాజ్, జలవనరులు తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొండ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, వర్షాల ప్రభావానికి గురయ్యే గ్రామాలు, నివాస ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక కేంద్రాలను సిద్ధం చేయాలని, అక్కడ తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడకుండా అవసరమైన సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని, భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల రహదారులపై చెట్లు పడితే వెంటనే తొలగించేలా జేసీబీలు, ఇతర యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా అప్రమత్తం చేయాలని, పడవలు, వలలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. వైద్య బృందాలు, అత్యవసర మందులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తమ ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, ముందస్తుగా మంజూరైన సెలవులను కూడా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అనుమతి లేకుండా సెలవులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా రక్షణ, సహాయక, పునరావాస చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు: 0891-2590100, 0891-2590102, జీవీఎంసీ: 1800 4250 0009 , ఈపిడిసిఎల్ హెల్ప్ లైన్: 1912, అత్యవసర హెల్ప్ లైన్: 112 నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఆర్నబ్ తుఫాన్..వంశధార, నాగావళి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు
- ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి , అక్టోబర్ 27 (మనం న్యూస్) : ఆర్నబ్ తుఫాన్ ప్రభావంతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరే అవకాశమున్న నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులతో పాటు రైతులు, పంటలు, పశుసంపదకు నష్టం వాటిల్లకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి తుఫాన్ పరిస్థితులు, నదుల్లో వరద ప్రవాహాల అంచనాలు, ప్రజల రక్షణకు చేపడుతున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తీరప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ప్రమాదం పొంచి ఉన్న ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సహాయక బృందాలు, సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.

28, 29 తేదీల్లో నదుల్లో గరిష్ఠ స్థాయికి చేరనున్న వరద ప్రవాహాలు

వంశధార, నాగావళి నదుల పరివాహక ప్రాంతాల్లో రాబోయే ఐదు రోజుల్లో ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరే అవకాశముందని కేంద్ర జలసంఘం, నీటిపారుదల శాఖ నివేదికలు సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 28, 29 తేదీల్లో వరద ప్రవాహాలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు నిరంతరం నీటిమట్టాలను పర్యవేక్షిస్తూ ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగావళి నది పరిధిలోని ఆమదాలవలస, బూర్జ, ఎచ్చెర్ల, పొందూరు మండలాలతో పాటు శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేట, ఫజుల్‌బేగ్‌పేట తదితర లోతట్టు ప్రాంతాలకు చెందిన 53 గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వంశధార నది పరిధిలోని నరసన్నపేట, జలుమూరు, పొలాకి, కొత్తూరు, గార తదితర ప్రాంతాల్లోని సుమారు 114 గ్రామాల ప్రజలు వరద పరిస్థితులను గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని కోరారు.వరద ఉద్ధృతి తగ్గే వరకు నదుల వద్దకు వెళ్లడం, నదీ తీరాల్లో పశువులను మేపడం పూర్తిగా మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

రైతులు, పంటలు, పశుసంపద రక్షణకు ప్రత్యేక చర్యలు

తుఫాన్, వరదల కారణంగా రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన డ్రైనేజీ చర్యలు చేపట్టాలని, ఉద్యాన పంటలను బలమైన గాలుల నుంచి కాపాడేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పశువులను ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, పశుగ్రాసం, మందులు, పశు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా తగిన చర్యలు చేపట్టడంతో పాటు చేపలు, రొయ్యల చెరువుల గట్లను పరిశీలించి ఆక్వా రైతులను అప్రమత్తం చేయాలన్నారు.విద్యుత్, వైద్య, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలి తుఫాన్ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించేలా సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సేవలు, మందులు, వైద్య బృందాలు అందుబాటులో ఉండాలని, నీటిపారుదల శాఖ అధికారులు నదులు, కాలువలు, చెరువుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదకర రహదారులు, వంతెనలు, వాగుల వద్ద అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి పరిస్థితులకు అనుగుణంగా రాకపోకలను నియంత్రించాలన్నారు. తుఫాన్ తీవ్రత ఉన్న సమయంలో ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. తుఫాన్, వరదల ప్రభావం తగ్గిన వెంటనే గ్రామాలవారీగా పంటలు, ఆస్తుల నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రజల ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవం బందోబస్తు పర్యవేక్షణ

విజయనగరం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి సిరిమానోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్టోబర్ 27న ప్రశాంతంగా ముగిసింది. విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ పర్యవేక్షణలో చేపట్టిన పటిష్టమైన బందోబస్తు, ముందస్తు భద్రతా చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. సిరిమానోత్సవం భద్రత కోసం సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టారు. ఐజీపీ, జిల్లా ఎస్పీ స్వయంగా సిరిమాను వెంట మూడుసార్లు తిరుగుతూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశారు. ముందస్తు ప్రణాళికతో హుకుంపేట నుంచి సిరిమానును ప్రధాన ఆలయానికి తీసుకురావడం, నిర్ణీత సమయానికి సిరిమాను తిరిగేలా చర్యలు చేపట్టడం వల్ల ఉత్సవం చీకటి పడకముందే సజావుగా ముగిసింది. ఆర్నబ్ తుఫాను ప్రభావంతో వర్షం కురుస్తున్నప్పటికీ, పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ భక్తులకు భద్రత కల్పించారు. భక్తులు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల దారి మళ్లింపు చర్యలను సమర్థవంతంగా చేపట్టారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సుమారు 200 సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ భద్రతా సూచనలు అందించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు తదితరులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పోలీసు సేవాదళ్ ద్వారా సహాయం అందించారు. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్రైమ్ బృందాలతో నిఘా ఏర్పాటు చేసి జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల నివారణకు చర్యలు చేపట్టారు. సిరిమానోత్సవం అనంతరం కూడా పోలీసు సిబ్బంది విధుల్లో కొనసాగుతూ, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు చేపట్టారు. సిరిమానోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలు, భక్తులు, ఇతర జిల్లాల నుంచి విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్, ఐపీఎస్ కృతజ్ఞతలు తెలిపారు.





సీతంపేటలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి

ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహణ

సమావేశంలో పాల్గొన్న మేయర్ అభ్యర్థిని వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు కే.కే. రాజు



విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : మహా విశాఖ నగర పాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిని, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విజయాన్ని కాంక్షిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని సీతంపేటలో ఎన్నికల శంఖారావం పూరించారు. ఇందులో భాగంగా సీతంపేటలోని ఎస్.కె.వై. ఎస్.ఎస్. (గ్రౌండ్) ఫంక్షన్ హాల్‌లో 50, 51వ వార్డులకు సంబంధించి వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే. రాజు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో 50వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి మువ్వల సంతోష్ , 51వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని సాన బోయిన లలిత కుమారితో పాటు ఆయా వార్డులకు చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. 50, 51వ వార్డులకు చెందిన బూత్ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మహిళలు, వార్డు ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా మురికివాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు, పర్యావరణ పరిరక్షణకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వార్డుల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ అభ్యర్థులు కృషి చేస్తారని పేర్కొన్నారు.రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మేయర్ అభ్యర్థిని శ్రీమతి వరుదు కళ్యాణి గారితో పాటు 50వ వార్డు అభ్యర్థి శ్రీ మువ్వల సంతోష్ ని, 51వ వార్డు అభ్యర్థిని సాన బోయిన లలిత కుమారి గారిని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, పార్టీ విధానాలను, అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



తుఫాను నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత

160 బస్సు సర్వీసులు రద్దు.. ఆర్ ఎం అప్పలనాయుడు



విశాఖపట్నం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి. అప్పలనాయుడుమంగళవారం ద్వారకా బస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, బస్సు సర్వీసుల నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రయాణికుల క్షేమం కోసం ఈరోజు సుమారు 160 బస్సు సర్వీసులను రద్దు చేసినట్లు రీజనల్ మేనేజర్ తెలిపారు. చింతపల్లి, భద్రాచలం సర్వీసులను పూర్తిగా రద్దు చేయడంతో పాటు విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, అమలాపురం, భీమవరం, కాకినాడ, ఇచ్చాపురం తదితర ప్రాంతాలకు వెళ్లే సర్వీసులను కూడా తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించారు. తుఫాను ప్రభావం కారణంగా అక్టోబర్ 28వ తేదీన కూడా ఈ సర్వీసులు రద్దు చేయబడతాయని, పరిస్థితులు అనుకూలిస్తే అక్టోబర్ 29వ తేదీ నుంచి బస్సు సర్వీసులను యథావిధిగా పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు. బస్ స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు బస్సులను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా, తుఫాను నేపథ్యంలో ఏపీఎస్ఆర్టీసీ డిపోలు, బస్సులు మరియు ఇతర ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వర్షాల సమయంలో విధులు నిర్వహించే డ్రైవర్లు, కండక్టర్లు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, నీరు నిలిచిన రహదారులపై ప్రయాణించే ముందు నీటి లోతును అంచనా వేసి, సురక్షితమని నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యమని, తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని రీజనల్ మేనేజర్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీమతి కె.పద్మావతి, సంబంధిత సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం ఎంపిటిసి బరిలో 43 మంది అభ్యర్థులు

సబ్బవరం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : సబ్బవరం మండలంలో 19 ఎంపీటీసీ సిగ్మెట్ గాను 43 మంది అభ్యర్థులు, సబ్బవరం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే రమామని మంగళవారం విలేకరులకు తెలిపిన వివరాలు ప్రకారం, మండలంలో 19 ఎంపీటీసీ సిగ్నెట్లకు గాను ఈనెల 21వ తేదీ 23వ తేదీ వరకు మూడు రోజుల్లో 147 మంది అభ్యర్థులు నామినేషన్ వెయ్యగ , ఈనెల 24వ తేదీన సూట్నీలో 147 మంది అర్హులు అయ్యారని, కాగా మంగళవారం 147 మందిలో 104 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, మిగిలిన 43 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు, ఇందులో తెలుగుదేశం పార్టీ నుండి 13 మంది, జనసేన పార్టీ నుండి 9 మంది, వైయస్ఆర్ పార్టీ నుండి 19 మంది, ఇండిపెండెంట్ నుండి ఒకరు, బిజెపి నుండి 1 ఒకరు, మొత్తం 43 మంది ఈ ఎంపీటీసీ ఎన్నికల్లో బరిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె విలేకరులకు తెలిపారు.

ములంపాక అప్పారావు రాకతో 78వ వార్డులో జోష్

మల్కాపురం , అక్టోబర్ 27 (మనం న్యూస్) : జీవీఎంసీ 78వ వార్డులో తెలుగుదేశం పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎం.అప్పారావు రాకతో 78వ వార్డులో జోష్ రెట్టింపు అయ్యింది. 78వ వార్డు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అనురాధ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనురాధ గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కూటమి నాయకులు అందరూ కలిసికట్టుగా ప్రచారంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. వార్డులో గడపగడప ప్రచారంలో పాల్గొంటూ "సైకిల్ గుర్తుకే మన ఓటు'' అని ప్రజలను కోరుతున్నారు.అనురాధ గెలిస్తేనే 78వ వార్డు అభివృద్ధి సాధ్యం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చంద్రబాబు నాయుడు అభివృద్ధి పాలనను చూసి మీ అమూల్యమైన ఓటు గుర్తులు వేయండి ఎం. అప్పారావు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అనురాధకు మద్దతు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్ పార్లమెంట్ సభ్యులు సీనియర్ నాయకులు కాకి పోలిరెడ్డి గాజువాక డిపో ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ సత్యల శ్రీనివాసరావు, నీలాపు జోగిబాబు చింతలపూడి శివ పైడిరాజు శంకరమ్మ కరుణాకర్ డేవిడ్ అధిక శాతంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.